ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయంగా సంక్షోభం నెలకొన్న తరుణంలో భారత ఆర్థిక పెరుగుదలను ఏ విధంగా కొనసాగించాలో ప్రధానమంత్రి ఈరోజు ఆర్థక సలహా మండలి సభ్యులతో చర్చించారు.
2. ఆరవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నివేదిక మనదేశంలో ఆరోగ్య రంగంలో వచ్చిన పరివర్తనను ప్రతిఫలిస్తోందని కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా తెలియజేశారు.
3. వంట నూనెలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్త ప్యాకేజింగ్ నిబంధనలను ప్రకటించింది.
4. భారత అండర్ 18 పురుషుల హాకీ జట్టు మూడవసారి ఏషియా కప్ గెలుచుకుంది.

**PM EAC MEETING:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పిఎం-ఆర్థిక సలహా మండలి సభ్యులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ప్రపంచవ్యాప్త అస్థిరతల మధ్య భారతదేశ ఆర్థిక వృద్ధిని మరింత పెంపొందించడానికి తీసుకోవలసిన వివిధ ఆలోచనలు చర్యలపై ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చర్చించారు. జీవన సౌలభ్యాన్ని వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన వివిధ సంస్కరణలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. పశ్చిమ ఆసియా దేశాల మధ్య జరుగుతున్న ఘర్షణలు భారతదేశం ప్రపంచంపై చూపే ప్రభావం గురించి కూడా సభ్యులు తమ అంచనాలను ఈ సందర్భంగా వివరించారు.

**NSD**

**REV. NADDA KHARGE NFHS:**

నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ( NFHS)-6 ఫలితాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, మాజీ బీజేపీ అధ్యక్షుడు జె.పి. నడ్డా ఈరోజు తిప్పికొట్టారు. ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో నడ్డా స్పందిస్తూ, ప్రజారోగ్యం అనేది రాజకీయ వాదోపవాదాలకు వాడుకునేంత చిన్న విషయం కాదని అన్నారు. కేవలం తమకు నచ్చిన విషయాలను మాత్రమే చదవడం రాజకీయాలకు పనికొస్తుందేమో కానీ, వాస్తవాలు మాత్రమే దేశానికి ఉపయోగపడతాయని ఆరోగ్య మంత్రి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో వచ్చిన గణనీయమైన మార్పులను NFHS-6 గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. NFHS-3 తో NFHS-6 డేటా పోలుస్తూ గర్భధారణ మొదటి త్రైమాసికంలోనే జరిగే యాంటెనాటల్ రిజిస్ట్రేషన్ల శాతం NFHS-3 లో 43.9 శాతం ఉండగా, అది NFHS-6 నాటికి 76.2 శాతానికి పెరిగిందని నడ్డా తెలిపారు. అలాగే ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలు 38.7 శాతం నుండి 90.6 శాతానికి పెరిగాయని, శిక్షణ పొందిన ఆరోగ్య సిబ్బంది సమక్షంలో జరిగే ప్రసవాలు ఇదే కాలంలో 46.6 శాతం నుండి 91.3 శాతానికి పెరిగాయని ఆయన పేర్కొన్నారు. ఇవి కేవలం అంకెలు మాత్రమే కావని, లక్షలాది మంది తల్లులకు సరైన సమయంలో అందుతున్న వైద్య సంరక్షణకు, సురక్షితమైన ప్రసవాలకు మెరుగైన ఆరోగ్య ఫలితాలకు ఇవి నిదర్శనాలని ఆయన అన్నారు. సంపూర్ణ రోగనిరోధకత పరిధి 87.1 శాతానికి పెరిగిందని, అలాగే ఆరోగ్య బీమా రక్షణ 4.9 శాతం నుండి 60.2 శాతానికి భారీగా పెరిగిందని నడ్డా ప్రస్తావించారు. ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పారిశుధ్యం, ఆర్థిక సమూహాల విలీనం చివరి వ్యక్తి వరకు సేవలను అందించడంపై నిరంతరాయంగా చేసిన పెట్టుబడుల వల్లే ఈ ప్రగతి సాధ్యమైందని ఆరోగ్య మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత NFHS-6 డేటా మాత్రం మెరుగైన వైద్య సదుపాయాలు, బలమైన మాతాశిశు సంరక్షణ సేవలు, విస్తృత సామాజిక రక్షణ కీలక సూచీలలో స్పష్టమైన పురోగతితో ఒక భిన్నమైన వాస్తవికతను చూపుతోందని ఆయన అన్నారు.

చట్టపరమైన కొలతలు లీగల్ మెట్రాలజీ నిబంధనల ప్రకారం వంట నూనెల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రామాణికమైన కొత్త ప్యాక్ సైజులు ప్రవేశపెట్టింది. సవరించిన నిబంధనల ప్రకారం పామాయిల్, పామోలిన్, సోయాబీన్ నూనె, సన్‌ఫ్లవర్ నూనె, ఆవ నూనె, వేరుశనగ నూనె, నువ్వుల నూనె, రైస్ బ్రాన్ ఆయిల్, పత్తి గింజల నూనె మొక్కజొన్న నూనెలతో సహా ప్రధాన వంట నూనెలన్నింటికీ ప్రామాణిక ప్యాక్ పరిమాణాలను నిర్ణయించినట్లు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ తెలిపింది. 200 గ్రాములు, 500 గ్రాములు, 1 నుండి 5 కిలోగ్రాములు, 15

కిలోగ్రాములు   20 కిలోగ్రాములుగా ప్యాక్ పరిమాణాలను ప్రభుత్వం ఆమోదించింది.

**NSD**

**RS-ELECTION—MP**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులు ఇద్దరూ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్  రజనీష్ అగర్వాల్ ఈరోజు రాజ్యసభ ఎన్నికలకు తమ నామినేషన్లను దాఖలు చేశారు. భోపాల్ అసెంబ్లీలోని రిటర్నింగ్ అధికారికి వారు ఈ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హేమంత్ ఖండేల్వాల్ మంత్రి కైలాష్ విజయ వర్గీయ, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా మందసౌర్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్‌ను బరిలోకి దించింది. మధ్యప్రదేశ్ నుండి ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 8 చివరి తేదీగా నిర్ణయించారు.

**NSD**

**DAY.-JAISHANKAR-NEPAL-MEET**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు సాయంత్రం న్యూఢిల్లీలో నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్‌తో చర్చలు జరపనున్నారు. ఈ సమావేశంలో ఇరుదేశాలు పరస్పర ప్రయోజనకరమైన అంశాలపై చర్చించనున్నాయని నేపాల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ, ఇంధనం ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలతో సహా కీలక రంగాలలో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగనున్నాయి. మరోవైపు, నేపాల్ విదేశాంగ మంత్రి పర్యటన భారతదేశం, నేపాల్ మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

**NSD**

## MY BHARAT YOUTH-CONVENTION

యువత దేశానికి అతిపెద్ద బలం అని, 2047 నాటికి 'వికసిత్ భారత్' స్వప్నాన్ని సాకారం చేయడంలో వారు అగ్రగామి పాత్ర పోషిస్తారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా ఈరోజు అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 'యూత్ ఫర్ వికసిత్ భారత్ - మై భారత్ యూత్

కన్వెన్షన్'ను ఉద్దేశించి మాట్లాడిన మంత్రి, యువత తమ ఆకాంక్షలను, ఆలోచనలను పంచుకోవడానికి  దేశ నిర్మాణంలో వారి స్వచ్ఛంద సేవా భావాన్ని చాటడానికి ఒక వేదికగా 'మై భారత్' ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపకల్పన చేశారని పేర్కొన్నారు.

**NSD**

**BAHRAIN**:

తమ దేశంతో పాటు కువైట్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు డ్రోన్‌లను ప్రయోగించిందని, అయితే వాటిని మధ్యలోనే అడ్డుకున్నట్లు బహ్రెయిన్ తెలిపింది. ఈ దాడులను ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. గల్ఫ్ పొరుగు దేశాలపై దాడులను వెంటనే నిలిపివేయాలని ఇరాన్‌ను కోరింది. ఈ దాడులు తీవ్రమైన ఉద్రిక్తతలకు దారితీసే చర్యలని, తమ దేశ సార్వభౌమాధికారాన్ని పూర్తిగా ఉల్లంఘించడమేనని కువైట్ విదేశాంగ మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. హోర్ముజ్ జలసంధి గల్ఫ్ అరబ్ మిత్రదేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్‌లను తాము అడ్డుకున్నట్లు అమెరికా సైన్యం ప్రకటించిన కొన్ని గంటలకే ఈ ప్రకటనలు వెలువడ్డాయి.

**NSD**

**PUNJAB ACCIDENT:**

పంజాబ్‌లో ఈ ఉదయం ఫిరోజ్‌పూర్-ఫాజిల్కా రహదారిపై వాహనం ట్రక్కును ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో కనీసం ఎనిమిది మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారని, మరణించిన తమ బంధువు అస్థికలను బియాస్ నదిలో నిమజ్జనం చేయడానికి బియాస్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది. ప్రమాద తీవ్రతకు పలువురు అక్కడికక్కడే మృతి చెందగా, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఫిరోజ్‌పూర్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘోర ప్రమాదం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (PMNRF) నుండి చెరో రెండు లక్షల రూపాయలు, గాయపడిన వారికి యాభై వేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రధానమంత్రి ప్రకటించారు.

**NSD**

**U18-MEN-S-ASIA-CUP-FINAL:**

హాకీలో, భారత పురుషుల జట్టు అండర్-18 ఆసియా కప్‌ను మూడోసారి కైవసం చేసుకుంది. ఈరోజు కాకమిగహారాలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆతిథ్య జపాన్‌ను 4-1 తేడాతో భారత్ ఘోరంగా ఓడించింది. భారత్ తరఫున ఆశిష్ పుర్తి హ్యాట్రిక్ గోల్స్‌తో రాణించగా, కెప్టెన్ కేతన్ కుష్వాహ్ విజేత జట్టు తరఫున మరో గోల్ సాధించాడు. అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు దక్షిణ కొరియాను 3-0 తేడాతో ఓడించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

**NSD**

**EVE TEST CRICKET:**

**టెస్ట్ క్రికెట్:** ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో, మొదటి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తన మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 368 పరుగులు చేసింది. కొత్త చండీగఢ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో కెఎల్ రాహుల్  కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సెంచరీలతో రాణించి ఆతిథ్య జట్టును బలమైన స్థితిలో నిలిపారు. సాయి సుదర్శన్ కూడా 81 పరుగులు చేసి తృటిలో తన తొలి టెస్ట్ సెంచరీని చేజార్చుకోగా, రిషభ్ పంత్ వేగంగా హాఫ్ సెంచరీ పూర్తి చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో మహ్మద్ సలీమ్ రెండు వికెట్లు పడగొట్టగా, జియావుర్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.

Prime Minister Narendra Modi today chaired a meeting with members of the PM-Economic Advisory Council. The Prime Minister and the EAC  discussed various ideas and measures to further boost India's economic growth in times of global turmoil. Various reforms to improve ease of living and ease of doing business were also discussed. The members also gave their assessment of the impact of West Asia Conflict on India and the world.

**REV. NADDA KHARGE NFHS:** Union Health Minister and former BJP President J.P. Nadda today **rebutted** Congress President Mallikarjun Kharge's remarks on the National Family Health Survey (NFHS)-6 findings. In a social media post, Mr Nadda said that Public health is too important to be reduced to political rhetoric. The Health Minister said that selective reading may serve politics, but facts serve the nation.He asserted that the NFHS-6 data reflects the significant transformation of India's healthcare ecosystem under the leadership of Prime Minister Narendra Modi. Comparing NFHS-3 to NFHS-6, Mr. Nadda said first-trimester antenatal registration has increased from 43.9 per cent to 76.2 per cent in NFHS-6. He said institutional deliveries have risen from 38.7 per cent to 90.6 per cent, while births attended by skilled health personnel have increased from 46.6 percent to 91.3 per cent during the same period. He said that these are not mere statistics but represent millions of mothers receiving timely care, safer deliveries and better

health outcomes. Mr Nadda highlighted that full immunization coverage has increased to 87.1 percent while health insurance coverage has surged from 4.9 percent to 60.2 per cent. The Health minister said that this progress is the result of sustained investments in healthcare, nutrition, sanitation, financial inclusion and last-mile service delivery. Mr Nadda claimed that under the UPA regime, the country struggled with poor health outcomes, inadequate healthcare access and weak delivery systems despite repeated promises. He said NFHS-6 reflects a different reality with greater access to healthcare, stronger maternal and child health services, wider social protection and measurable improvements in key indicators.

The Centre has introduced standard pack sizes for edible oils under the Legal Metrology framework, bringing greater transparency and uniformity to the marketplace. The Ministry of Consumer Affairs, Food and Public Distribution said that under the revised rules, standard pack sizes have been prescribed for major edible oils including palm oil, palmolein, soyabean oil, sunflower oil, mustard oil, groundnut oil, sesame oil, rice bran oil, cotton seed oil and corn oil. The approved pack sizes are 200 g, 500 g, 1 to 5 kg, 15 kg, and 20 kg.

**<><><>**

In Madhya Pradesh, both the BJP candidates, Party National General Secretary Tarun Chugh and Rajneesh Agarwal filed their nominations for the Rajya Sabha elections today. The nomination papers were submitted before the Returning Officer at the Bhopal Assembly. Senior party leaders, Chief Minister Dr. Mohan Yadav, BJP State President Hemant Khandelwal and Minister Kailash Vijayvargiya were among those present on the occasion. Congress has fielded former Mandsaur MP Meenakshi Natarajan as its candidate. The last date for filing of nominations for three Rajya Sabha seats from Madhya Pradesh is June 8.

**<><><>**

External Affairs Minister Dr S Jaishankar will hold talks with Nepal Foreign Affairs Minister Shisir Khanal in New Delhi this evening. The Foreign Affairs Ministry of Nepal said during the meeting, both sides will discuss matters of mutual interest, with a view to enhancing cooperation across key areas including trade, investment, connectivity, energy and people-to-people ties. Meanwhile, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said the visit will further strengthen the special partnership between India and Nepal. **S/B- RANDHIR JAISWAL-NEPAL**

**<><><>**

Union Minister for Youth Affairs and Sports Mansukh Mandaviya today said that India's youth are the biggest strength of the country and will play a leading role in realising the vision of Viksit Bharat by 2047. Addressing the 'Youth for Viksit Bharat - MY Bharat Youth Convention' in New Delhi, the Minister said MY Bharat

was created by Prime Minister Narendra Modi as a platform for youth to share their aspirations, ideas and volunteer spirit for nation-building.

**<><><>**

Bahrain has said Iran launched ballistic missiles and drones toward it and Kuwait, adding that the projectiles were intercepted. The Country's Foreign Ministry condemned the attacks and called on Iran to immediately halt strikes against its Gulf neighbors. Kuwait's Foreign Ministry described the attacks as a serious escalation and a blatant violation of the country's sovereignty. The statements were issued hours after the US military announced it had intercepted Iranian ballistic missiles and drones targeting the Strait of Hormuz and Gulf Arab allies. In response, US forces reportedly struck several Iranian coastal surveillance radar sites.

**<><><>**

**PUNJAB ACCIDENT:** In Punjab, at least eight people were killed and several others injured after their vehicle collided with a truck on the Ferozepur–Fazilka road this morning. The victims, all members of the same family, were on their way to Beas to immerse the ashes of a deceased relative in the Beas River when the accident occurred. Many victims reportedly died on the spot, while the injured were rushed to the Civil Hospital in Ferozepur for treatment. Senior police officials reached the accident site, and rescue operations were carried out with the help of local residents.

**PM- FEROZEPUR:** Prime Minister Narendra Modi has expressed grief over the mishap in Ferozepur district of Punjab. In a social media post, the Prime Minister conveyed his condolences to the families who lost their loved ones. He wished a speedy recovery for those injured in the accident. The Prime Minister has also announced an ex-gratia of two lakh rupees for the next of kin of each deceased and fifty thousand rupees for the injured from the Prime Minister's National Relief Fund.

In Hockey, the Indian Men's team has lifted the Under-18 Asia Cup for the third time, thrashing hosts Japan 4-1 in the final in Kakamigahara today. For India, Ashish Purti starred with a hat-trick as skipper Ketan Kushwaha scored the other goal for the winners. Earlier, the Indian Women's team clinched the bronze beating South Korea 3- nil.

**<><><>**

**EVE TEST CRICKET:** In the One-off cricket test against Afghanistan, India were 368 for 3 in their first innings at stumps on Day One in New Chandigarh. Centuries from KL Rahul and captain Shubman Gill put hosts in a strong position. Sai Sudharsan also contributed 81 before missing out on a maiden Test hundred, while Rishabh Pant remained unbeaten with a quick half-century. For Afghanistan, Mohammad Saleem claimed two wickets. Whereas Ziaur Rahman took one wicket.

Earlier, Indian skipper won the toss and opted to bat first. For India, all rounder Manav Suthar from Rajasthan is making his debut for the Test side. On the other hand, Afghanistan have also handed a Test debut to spin-bowling all rounder Nangeyalia Kharote. The One-off test match operates outside the World Test Championship cycle.